

రేపటి నుంచి ఎయిర్‌పోర్టుకు ఏసీ బస్సులు



పెర్కిట్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ ఆర్టీసీ డిపో నుంచి హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రాజధాని ఏసీ బస్సులు నడుపుతున్నామని డిపో మేనేజర్ రవి తెలిపారు. ఈనెల 3వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ఆర్మూర్ నుంచి జూబ్లీ బస్‌స్టేషన్‌కు రూ.470, శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రూ.760 చార్జీలు ఉంటాయని అని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్ సౌకర్యం ఉందని తెలిపారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ జాదవ్

బీసీలకు న్యాయం చేసే దిశగా

ప్రభుత్వం ముందడుగు

- కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ జాదవ్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): బీసీలకు న్యాయం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ జాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చిత్తశుద్ధితో జనగనణ నిర్వహించి బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని తీర్మాణించారని తెలిపారు. అనంతరం నూడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ.. 42శాతం రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. గతంలో బీసీలకు 34శాతం రిజర్వేషన్‌లు ఉన్నా బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే 22శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని తీర్మానం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు కార్యాలయం ఎదుట టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ జావీద్ అక్రం, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్‌గౌడ్, రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శి వేణురాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు రాజ నరేంద్రగౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, జెండా గుడి చైర్మన్ ప్రమోద్, శంభుని గుడి చైర్మన్ బింగి మధుసుదన్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు విక్కి యాదవ్, నగర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ప్రీతం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినయ్, అవిన్, శోభన్, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

తీరని యూరియా కష్టాలు!

- రెండు బస్తాల యూరియా కోసం రైతుల క్యూ
- నానో యూరియాతో అధిక లాభాలు
- ఆందోళన చెందొద్దని అధికారుల సూచన 7

అంక్సాపూర్‌లో టీబీ ముక్త్ భారత్ అభియాన్

7

అసలే భరోసా లేని ఉద్యోగం. ఆపై నెలనెలా రాని వేతనాలతో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉద్యోగ భద్రత లేకున్నా కుటుంబ పోషణ కోసం ఏదో ఒక ఉద్యోగం చేయాలని.. అన్ని అర్హతలు ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తున్న వారికి సమయానికి వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సాధారణ ఉద్యోగులకంటే ఎక్కువగానే విధులు ఉన్నప్పటికీ ఎప్పుడు కూడా 1వ తేదీన వేతనాలు పొందిన దాఖలాలు లేవు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు లేకపోవడంతో ప్రభుత్వ వ్యవస్థలోనే కొన్ని శాఖల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకున్నారు. కానీ వేతనాల విషయంలో మాత్రం చిన్న చూపు చూస్తున్నారు.



- కలెక్టరేట్ ఎదుట మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు



మోడల్ స్కూల్ ఉద్యోగుల

ఆ.. వేతన!

- ఆరు నెలలుగా మోడల్ స్కూల్ ఉద్యోగులకు రాని శాలరీ
- అన్ని శాఖల్లో పొరుగు సేవల ఉద్యోగుల పరిస్థితి అంతే..
- రెండు నెలలుగా సిబ్బందికి అందని రొక్కం
- ఉద్యోగుల కష్టార్జితంలో ఏజెన్సీల చేతివాటం
- జిల్లాలో 1200లకు పైగా బాధితులు
- ఇబ్బంది పడుతున్న ఉద్యోగులు

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అందని జీతాలు

నిజామాబాద్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఔట్ సోర్సింగ్ సిబ్బందికి జీతాలు ఆలస్యంగా రావడంతో ఉద్యోగుల కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారుతోంది. పిల్లల చదువులు, అద్దె చెల్లింపులు, కనీస అవసరాలు తీర్చుకోవడానికి సైతం డబ్బులు లేక అప్పులు చేస్తూ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో మాత్రం అసమానతలు కనిపిస్తున్నాయి. చాలీచాలని వేతనాలు ఇస్తూ అవికూడా సమయానికి ఇవ్వకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల విషయంలో ఏజెన్సీలు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది. వారి కమీషన్‌తో పాటు స్టేట్ జీఎస్టీ, సెంట్రల్ జీఎస్టీ, జీఎస్టీ పేరుతో వచ్చే తక్కువ జీతంలోనే కోతలు విధిస్తూ ఏజెన్సీలు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

1200లకు పైగా ఉద్యోగులు..

జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 1200లకు పైగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. ముఖ్యంగా 104 డ్రైవర్లు, ఏఎన్ఎంలు, సపోర్టింగ్ స్టాఫ్, ల్యాబ్ టెక్నీషియన్‌లు, డాటాఎంట్రీ ఆపరేటర్లు, మైనార్టీ గురుకులాల్లో నాన్ టీచింగ్, టీచింగ్ సిబ్బంది, మోడల్ స్కూళ్లలో నాన్ టీచింగ్ సిబ్బంది

మిగతా 8వ పేజీలో...

ఆరు నెలలుగా..

ఆరు నెలలుగా వేతనాలు అందకపోవడంతో వారంతా ఆందోళనబాట పట్టారు. సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఎదుట ధర్నా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 194 మోడల్ స్కూళ్లు ఉండగా 776 మంది నాన్‌టీచింగ్ సిబ్బందికి వేతనాలు రావడం లేదు. జిల్లాలో 10 మోడల్ స్కూళ్లలో పని చేస్తున్న 40 మందికి వేతనాలు లేవు. వీరిలో ఫిజికల్ డైరెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీస్ సబార్డినెంట్, నైట్‌వాచ్‌మెన్‌లు ఉన్నారు.

ఆరు నెలలుగా వేతనాలు లేవు..

:ప్రవీణ్, మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి



ఆరు నెలలుగా మోడల్ స్కూల్ ఉద్యోగులకు వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. కుటుంబ పోషణ సైతం కష్టంగా మారుతోంది. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా వేతనాలు మాత్రం ఇవ్వడం లేదు. వేతనాలు మాత్రం నేరుగా ఇవ్వాలి. ఏజెన్సీలు ఈపీఎఫ్, ఈఎస్ఐ కట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు.



108 రకాల నైవేద్యాలు సమర్పించిన మండప నిర్వాహకులు

వినాయకుడికి 108 రకాల నైవేద్యం

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 1: (ఆంధ్రజ్యోతి) మండలంలోని చౌట్‌పల్లిలో రెడ్డి వినాయకుడి మండపం వద్ద సోమవారం 108 రకాలతో వినాయకుడికి నైవేద్యాలను సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

పంటలకు..

వరద పోటు

- భారీ వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలు
- చెరువులను తలపిస్తున్న పంట చేలు
- 770 ఎకరాల్లో పంట నష్టం
- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని ఆశ్రయించిన రైతులు
- క్షేత్ర స్థాయిలో వివరాలు సేకరిస్తున్న అధికారులు
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు 7



చిరుత కళేబరాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

వాహనం ఢీకొని చిరుత మృత్యువాత

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని సికింద్రపూర్ పడ్కల్ గ్రామ శివారులో 44వ నెంబరు జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుత పులి మృత్యువాత పడింది. ఈ ప్రమాదంలో చిరుతకు గాయాలై అక్కడి కక్కడే మృతి చెందింది. మృతిచెందినది మగ చిరుత అని, దానికి మూడేళ్ల వయస్సు ఉంటుందని అధికారులు తెలిపారు. చిరుత కేశ్‌పల్లి అటవీ ప్రాంతం నుంచి సికింద్రపూర్ వెళుతుండగా వాహనం ఢీకొంది. ఘటనా స్థలానికి ఎస్సై మాలిక్ రెహమాన్ వెళ్లి పరిశీలించి, అటవీ అధికారులకు సమాచారం అందించారు. ఇందల్వాయి అటవీ అధికారులు పోస్టు మార్టం నిమిత్తం చిరుత కళేబరాన్ని తరలించారు.

కాళేశ్వరంపై సీబీఐ విచారణను

స్వాగతిస్తున్నాం

- కేటీఆర్, రేవంత్ మధ్య కమీషన్లు కుదరకపోవడంతోనే నిర్ణయం
- అవినీతి పరులను వదిలే ప్రసక్తే లేదు
- సహాయ చర్యల్లో యంత్రాంగం విఫలం
- ఎకరాకు రూ.50 వేల పరిహారం అందించాలి : ఎంపీ అర్వింద్ ధర్మపురి
- ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎంపీ

ధర్పల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరంపై సీబీఐ విచారణను స్వాగతిస్తున్నట్లు ఎంపీ అర్వింద్ తెలిపారు. సోమవారం మండలంలోని ముంపు గ్రామాల్లో ఆయన పర్యటించారు. వాడి, నడిమితండా, బీరప్పతండాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అనంతరం వాడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరంపై సీబీఐ చేత విచారణ జరిపించాలన్న దాన్ని తాము స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని గతంలోనే తాము చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల తర్వాత సీబీఐతో విచారణ చేపట్టనున్నట్లు ప్రకటించడం ఆహ్వానించదగిన పరిణామం అన్నారు. రెండు సంవత్సరాల అనంతరం సీబీఐ విచారణకు వెళ్లడం కేటీఆర్, రేవంత్‌రెడ్డిల మధ్య కమీషన్లు కుదరకపోవడమేనని ఆయన విమర్శించారు. కాళేశ్వరంలో అవినీతికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని చేతులు ఎత్తేయడం హాస్యాస్పదం అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో వరదలు, ప్రాజెక్టులు పొంగి పొర్లుతున్నాయని



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎంపీ అర్వింద్

ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో మిషన్ కాకతీయ పనుల్లో జరిగిన అవినీతే ప్రస్తుతం చెరువులు, డ్యామ్‌లు కూలిపోతున్నాయని ఆయన ఎద్దేవ చేశారు. సహాయక చర్యల్లో ప్రభుత్వం కానీ, అధికార యంత్రాంగానికి కానీ చిత్తశుద్ధి లేదని ఆయన దుయ్యబట్టారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాల న్నారు. కేంద్రం వరద బాధితులకు సహాయం చేయడా నికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. వాడి గ్రామంలో గల పాఠశాలలో కూలి పోయిన కంపౌండ్ వాల్ పునఃనిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వరద బాధితులతో మాట్లాడిన ఆయన అన్ని విధాల తనవంతు సహాయం చేస్తానని భరోసా కల్పించారు. వరద నష్టంపై త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తానని ఎంపీ చెప్పారు. ఎంపీ వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, కర్క గంగారెడ్డి, పాల్డి గంగాదాసు, చిలుక మహేష్, నల్లపెంట య్య, రాజశేఖర్, అచ్యుత్, నరేష్, ఇందల్వాయి మాజీ మండల అధ్యక్షుడు రాజన్న పాల్గొన్నారు.

బాధిత రైతులకు

పరిహారం అందించాలి

- అధికారులు పంటలను పరిశీలించాలి
- ఎంపీ ధర్మపురి అర్వింద్ 8

ముంపు బాధితులను

అన్ని విధాలా ఆదుకుంటాం

- పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటాం
- ముంపు గ్రామాలను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్



అల్జాపూర్‌లో దెబ్బతిన్న వరిని పరిశీలిస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవీపేట / రెంజల్, సెప్టెంబరు1 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వరిపంటతో పాటు ఇతర పంటలకు తగిన పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డితో కలిసి మండలంలోని అల్జాపూర్, మిట్టాపూర్, కోస్లీ, రెంజల్ మండలంలోని తాడ్‌బిలోలి, బోర్గాం, నీలా, కందకుర్తి గ్రామాలలో ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. కందకుర్తి గ్రామం పూర్తిగా జలమయం కావడంతో తాగునీటి సమస్య ఏర్పడిందని, తాగునీటి సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పడిపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో నూతనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. పంట నష్టం వివరాలను సేకరించే సమయంలో ఒక ఎకరం కూడా తప్పిపోకుండా పకడ్బందిగా వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాళేశ్వరంపై సీబీఐ..

బీఆర్ఎస్‌లో గప్‌చుప్

- జిల్లాలో కనిపించని ఆందోళన కార్యక్రమాలు

నిజామాబాద్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించడంపై బీఆర్ఎస్ జిల్లాశ్రేణుల్లో నిశబ్ద వాతావరణం నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు బీఆర్ఎస్ శ్రేణులు పిలుపునిచ్చినప్పటికీ జిల్లాలో మాత్రం పార్టీ శ్రేణుల నుంచి ఆశించిన స్పందన కనిపించలేదు. సోమవారం మండల కేంద్రాలలో, మంగళవారం జిల్లా కేంద్రాలలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆందోళన కార్యక్రమాలు, రాస్తారోకోలు నిర్వహించాలని పార్టీ అధిష్ఠానం పిలుపునిచ్చినప్పటికీ జిల్లాలో మాత్రం ఎక్కడ కూడా ఆందోళన కార్యక్రమాలు కనిపించలేదు.

మిగతా 8వ పేజీలో...



రక్తదానం చేస్తున్న యువకులు

రక్తదానానికి యువత ముందుకు రావాలి

- పోలీసు కమిషనర్ సాయిచైతన్య

సుభాష్‌నగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): రక్తదానం చేయడానికి యువకులు ముందుకు రావాలని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య అన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 66వ సంవత్సరం సందర్భంగా పోలీస్ ఫిలింగ్ స్టేషన్‌లో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని సోమవారం సీపీ సాయిచైతన్య ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీ హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేస్తే ఎన్నో ప్రాణాలను కాపాడగలిగిన వారమవుతామని అన్నారు. పోలీస్ శాఖ తరఫున సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుంటానని తెలిపారు. కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ డీఆర్ఎస్‌హెచ్ పూర్ణచందర్‌రావు, పోలీస్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్ తిరుపతి, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ ఆంజనేయులు, ఆయిల్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు

సెల్‌ఫోన్‌ల డిపాజిట్

- డ్రైవర్లకు అమలు చేసిన ఆర్టీసీ
- పైలట్ ప్రాజెక్టుగా కామారెడ్డి డిపో ఎంపిక

కామారెడ్డిటౌన్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ప్రయాణికులను సురక్షితంగా ఒకప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఆర్టీసీ మరో ఆలోచనకు శ్రీకారం చుట్టింది. పలుచోట్ల బస్సులు నడిపే డ్రైవర్లు డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్‌లు వాడుతున్నారని గుర్తించి వినియోగించకుండా ఉండేందుకు సెల్‌ఫోన్‌లు డిపోలనే పెట్టాలని సూచించింది. ప్రతి డ్రైవర్ బస్సు ఎక్కేముందు డిపోలోని సెక్యూరిటీ విభాగంలో సెల్‌ఫోన్‌లను డిపాజిట్ చేసి విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే సమయంలో తీసుకునేలా చర్యలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 11 ఆర్టీసీ డిపోలలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా నిజామాబాద్ రిజియన్ పరిధిలో కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి ఆర్టీసీ డిపోను ఎంపికచేశారు. కామారెడ్డి డిపో పరిధిలో మొత్తం 124 బస్సులు ఉండగా, ఆర్టీసీ డ్రైవర్‌లు 169 మంది విధులు నిర్వహిస్తున్నారు.

విధుల్లో డ్రైవర్లు సెల్ ఫోన్

వినియోగించొద్దు..

: జ్యోత్స్న, ఆర్ఎం, నిజామాబాద్



బస్సులు నడిపే సమయంలో డ్రైవర్లు సెల్ఫోన్ వినియోగించొద్దని ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. విధుల్లో చేరే ముందు డ్రైవర్ల సెల్ఫోన్లు డిపోల వద్ద డిపాజిట్ చేసేందుకు మొదట కామారెడ్డి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. ఏదైనా ఎమర్జెన్సీ సమయంలో కుటుంబ సభ్యులు ఫోన్ చేసేందుకు వీలుగా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశాం. వారి ద్వారా డ్రైవర్లకు సమాచారం అందిస్తాం.

కల్వర్టుల సమస్యకు శాశ్వత పరిష్కారం

▸▸ ప్రత్యేక దృష్టిసారించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



అనిల్ టాకీస్ చౌరస్తా వద్ద అభివృద్ధి పనుల దృశ్యం

బోధన్, సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): బోధన్‌లో కల్వర్టుల నిర్మాణాలతో వరద ముంపుకు శాశ్వత పరిష్కారం లభించింది. ముందస్తు చర్యల్లో భాగంగా బోధన్ పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను గుర్తించి జలమయం కాకుండా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు రాకాసిపేట్, తదితర ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యేవి. వీటికి శాశ్వత పరిష్కారం అనిల్ టాకీస్ చౌరస్తా వద్ద ఉన్న కల్వర్టు బ్రిడ్జిని సగానికి పైగా జేసీబీతో తొలగించి వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. శక్కర్‌నగర్ చౌరస్తా నుంచి తట్టికోట్‌కు వెళ్లే కల్వర్టు శిథిలావస్థ దశకు చేరడంతో యుద్ధ ప్రతిపాదినక స్లాబ్ వరకు పూర్తి చేయించారు. త్వరలో రాకపోకలకు అందుబాటులోకి రానుంది. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్‌తో హంగర్గ గ్రామ పరిసరాల్లోకి నీరు చేరిందని, ఎస్సారెస్పీ గేట్లు లేపి ప్రజల సమస్య పరిష్కరించాలని అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడినట్లు సమాచారం.

ఘనంగా శివపార్వతుల కల్యాణం

మోస్రా,సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): సోమవారం నాడు ప్రత్యేకంగా శ్రీ వశూర వరసిద్ధి వినాయక గణేష్ మండలి మోస్రా ఆధ్వర్యంలో మండపంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి సభ్యులు మాట్లాడుతూ పార్వతి పరమేశ్వరుల కృపాకటాక్షం, దీవెనలు ఎప్పుడు ప్రజా క్షేమంపై ఉండాలని ఉద్దేశించి ఈ కల్యాణం నిర్వహించామని కల్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అదే విధంగా గురువారం హోమం, ప్రత్యేక పూజలు చేసి మహాన్నదాన ప్రసాదం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన

కోటగిరి/నవీపేట/బోధన్/సాలూర,సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండలంలోని కొడిచర్ల, కల్లూర్ గ్రామాలలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సోమవారం కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు పరిశీలించారు. గ్రామాల వారిగా దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. రైతులకు నష్ట పరిహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శంకర్, నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, బస్వంత్ పటేల్, ఈరుగొండ, మల్లప్ప, నాగేష్, కిరణ్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నవీపేట మండలంలోని కోస్లీ, మిట్టాపూర్, అల్జాపూర్, బినోల, తుంగిని, నాగేశ్వర్‌లలో పెద్ద ఎత్తున పంటలు దెబ్బతిన్నాయని వెంటనే బాధితులకు ప్రభుత్వం తగిన పరిహారం చెల్లించాలని మండల సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ వెంకట రమణకు వినతిపత్రం అందజేశారు. వరదలతో దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 25వేల రూపాయల చొప్పున పరిహారం అందించడంతో పాటు బాధిత కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు, నగదును అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్, దేవేందర్ సింగ్, మహబూబ్, వసంత్, సావిత్రి తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

మండలంలోని అల్జాపూర్, మిట్టాపూర్‌లలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన కుటుంబాల వారికి ఎంపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకుని ఎంపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాల వారికి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సరిన్,మైసరాధ,శ్రీకాంత్, రాజేందర్‌గౌడ్, బండారిరాజశేఖర్, రాము,ప్రవీణ్,సందీప్ పాల్గొన్నారు.

బోధన్/సాలూరలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపు గ్రామాలైన కొప్పర్గ, హంగర్గ, బికెనెల్లి, హున్స, మందర్నా, ఖాజాపూర్ గ్రామాలలో ముంపునకు గురైన బాధిత కుటుంబాలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి ఎంపీఆర్ ఫౌండేషన్ తరపున నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపునకు గురైన గ్రామాల ప్రజల సమస్యలను పరిష్కరించాలని, పేద ప్రజలను ఆదుకోవాలని, పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుబా గంగాధర్, సిర్ప సుదర్శన్, పసులోటి గోపికిషన్, కూరెళ్ల శ్రీధర్, కందగట్ల రాంచందర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బోధన్/సాలూర,సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మంజీర పరివాహక ప్రాంతాలలో 9240ఎకరాల పంట నష్టం వాటిల్లింది. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ వల్ల మంజీర పరివాహక ప్రాంతాల్లోని పంట పొలాలు నీట మునిగాయి. ఈ సందర్భంగా 9240ఎకరాల విస్తీర్ణంలో పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారి శ్వేత తెలిపారు. సోయాబీన్ 5090 ఎకరాలు, వరి 3960ఎకరాలు, అరటి 115ఎకరాలు, కూరగాయలు 50ఎకరాలు, చెరకు 25ఎకరాల పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచన వేశారు. పంట నష్టం వివరాలను జిల్లా అధికారులకు అందజేశామన్నారు.



సరుకులను అందజేస్తున్న బీజేపీ నేత ప్రకాష్‌రెడ్డి



కొడిచర్లలో దెబ్బతిన్న పంట పొలాలు



సాలూరాలో వరద నీటిలో సోయా



వరద నీటిలో డ్రాగన్ ఫ్రూట్‌తోట

గణనాథుల వద్ద అన్నప్రసాదం



తాళ్లరాంపూర్‌లో..

ఏర్గట్ల/ముప్కాల్/ఎడపల్లి/నవీపేట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంతో పాటు తాళ్ల రాంపూర్ గ్రామాల్లో సోమవారం పలు గణేష్ మండలిల వద్ద అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. తాళ్ల రాంపూర్‌లోనిరెడ్డి యూత్ ఆధ్వర్యంలో, ఏర్గట్ల మండల కేంద్రంలో రామ్‌సేన యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం కార్యక్రమం నిర్వ హించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించా రు. ఈకార్యక్రమంలో రెడ్డి యూత్ సభ్యులు, రామ్‌సేన యూత్ సభ్యులు పాల్గొన్నారు. బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లోని గీతా ఆశ్రమంలో సోమవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ అధ్యక్షుడు ఆకుల రాజు, కార్యదర్శి లీడర్ శ్రీనివాస్, కోశాధికారి గోపికృష్ణ, పాల్గొన్నారు. ఎడపల్లి మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం పలుగణేష్ మండ పాల వద్ద అన్నప్రసాద కార్యక్ర మాలు నిర్వ హిం చారు. ఈ కార్యక్రమంలో ఆయా గణేష్ మం డపాల కమిటీసభ్యులు, భక్తులు పాల్గొన్నారు.నవీపేట మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలోని వినాయక మండపం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మోర్తాడ్,సెప్టెంబర్,1(ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన సాట్ల శిల్పకు రూ. 16 వేలు, అంజమ్మకు రూ. 60వేలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్ రొక్కం మురళి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు పంపిణీ చేశారు. బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ బాధితులకు చెక్కులు మంజూరు చేయించారని ముత్యాల రాములు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముత్యాల సునీల్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బద్దంరాజశేఖర్ రెడ్డి, ఏలేటిగంగారెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజలు

మోర్తాడ్,సెప్టెంబరు,1(ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. గ్రామంలో బస్టాండ్ నిర్మాణానికి, మరుగుదొడ్ల నిర్మాణానికి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రూ. ఆరున్నర లక్షలు నిధులు మంజూరు చేయించారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రొక్కం మురళి, బద్దం రాజశేఖర్‌రెడ్డి, కస్తూరి ఆనంద్, గంగారెడ్డి, సురేష్, కొమ్ముల రాజేశ్వర్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

భిక్కనూరు,సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న 250 బాధిత కుటుంబాలకు సోమవారం అడ్వకేట్ రాజాబాబుగౌడ్ నిత్యావసర సరుకులను కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్, మాజీ అధ్యక్షుడు అతిమాముల శ్రీధర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల సర్వేకు రైతులు సహకరించాలి

భిక్కనూరు, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల సర్వే కార్యక్రమానికి రైతులు సహకరించాలని భిక్కనూరు ఇన్‌చార్జి వ్యవసాయాధికారి నరేంద్ర కోరారు. సోమవారం భిక్కనూరు మండలంలో దెబ్బతిన్న పంటల సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సర్వే కార్యక్రమానికి బాధిత రైతులు సహకరించాలని, ఈ సందర్భంగా బాధిత రైతులు పట్టా పాస్‌బుక్కు, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్‌లను ఏఈవోకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వినోద్, మౌనిక, లిఖిత్‌రెడ్డి,ప్రియాంక, పాల్గొన్నారు.

విద్యతో పాటు దైవ భక్తిని పెంపొందించుకోవాలి



నిమజ్జనానికి తీసుకెళుతున్న విద్యార్థులు

మద్నూర్,సెప్టెంబరు 1(ఆంధ్ర జ్యోతి): మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయ, జూనియర్ కళాశాలలో వినాయక విగ్రహ మండపాన్ని ఏర్పాటు చేసి, ఐదురోజులపాటు పూజలు నిర్వహించారు. సోమవారం భక్తి శ్రద్ధలతో గురుకుల పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఆటపాటలతో వినాయక నిమజ్జనాన్ని చేశారు.ఈ కార్యక్రమం లో ప్రముఖ పద్యకవి డా.బి. వెంకట్, ఉపాధ్యయులు బి.సుమన్, వేణుగోపాల్, రాము, జె.గణేశ్, నరహరి, ప్రవీణ్, సంజు, దత్తు, గంగాప్రసాద్, నరేశ్, బస్వరాజు, అశోక్, హన్మాండ్లు, రాచప్ప, నాగరాజు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఐదుగురికి జైలు

సుభాష్‌నగర్,సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి):డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన 5గురికి జైలుశిక్ష, 31 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీతెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 36 మందికి ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ముందు హాజరుపర్చగా 31 మందికి 47వేల జరిమానా విధించగా, 5గురికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించిందని తెలిపారు. వాహనదారులు మద్యం తాగి వాహనం నడపరాదని ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌లు హెచ్చరించారు.

యువకుడి అదృశ్యం

రెంజల్,సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి):మండలంలోని వీరన్నగుట్ట గ్రామానికి చెందిన శివకుమార్ అనే వ్యక్తి అదృశ్యం అయినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. వీరన్నగుట్ట గ్రామానికి చెందిన శివకుమార్ అనే యువకుడు ఆదివారం సెల్‌ఫోన్ చూస్తున్నాడని తండ్రి మందలించడంతో ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో చుట్టు పక్కల వెతికిన ఆచూకీ లభించకపోవడంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, తండ్రి నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

రెంజల్,సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): రెంజల్ మండల కేంద్రంలోని కమాన్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొన్న యువకుడు ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలైన యువకుడు సోమవారం ఉదయం మృతి చెందాడని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని, మృతుడి ఆచూకీ తెలిసినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

ప్రాణం తీసిన చేపల వేట

మోస్రా,సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందడంతో గ్రామంలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోస్రా మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వడ్ల అశోక్(40) అనే వ్యక్తి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చింతకుంట గ్రామ చెరువులో పడి మృతి చెందినట్లు వెల్లడించారు. ఆయన చేపలు పట్టేందుకు స్నేహితులతో కలిసి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడినట్లు మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఉమ్మడి వర్ని మండల ఎస్సై మహేష్ తెలిపారు.

పోలీసుల అదుపులో ఆశా కార్యకర్తలు



ఆశా కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఎడపల్లి/రెంజల్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండల ఆశా కార్య కర్తలను సోమవారంఎడపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ఉండేందుకు మండల ఆశావర్కర్లను అదుపులోకి తీసుకున్నారు. ఆశావర్కర్ల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాజమణి మాట్లాడుతూ మహిళలు అని చూడకుండా పోలీసులు అర్ధరాత్రి మమ్మల్ని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారని, మేము మా సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా పోరాడుతుంటే పోలీసలు మమ్మల్ని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌లో రాత్రి నుంచి ఉంచడం సిగ్గు చేటన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న ఆశావర్కర్లలో ఆశావర్కర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాజమణి, ఆశావర్కర్ల సంఘం మండల అధ్యక్షు రాలు పంచశీల,విజయకుమారి, పద్మ,సుజాత, మండల ఆశాకార్యకర్తలు ఉన్నారు. రెంజల్‌లో ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఛలో హైదరాబాద్‌కు బయల్దేరుతున్న ఆశ కార్యకర్తలను సోమవారం ఉదయం ముందస్తు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. హైదరాబాద్‌లో తలపెట్టిన ఆశావర్కర్ల ఆందోళనకు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ఆశావర్కర్లను హైదరాబాద్‌కు వెళ్లకుండా అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఇళ్లపై కప్పుకునే పట్టాల పంపిణీ

రుద్రూరు,సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండల కేంద్రంలోని బైండ్ల గంగాధర్, బుడ్డోల్ల ఎల్లయ్యకు చెందిన ఇళ్లు వర్షానికి కురుస్తుండడంతో ఇంటిపై కప్పుకోవడానికి బీజేపీ నాయకులు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అలపాటి హరికృష్ణ, ఉపాధ్యక్షుడు కృష్ణం రాజు, బేకరీ వినోద్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఏముల గజేందర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు శివప్రసాద్, యువమోర్చా మండల అధ్యక్షుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలని వినతి



సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఆర్మూర్,సెప్టెంబరు,1(ఆంధ్రజ్యోతి):ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతు లను వెంటనే ఆదుకోవాలని సీపీఎం ఆధ్వర్యంలో సో మవారం సబ్‌కలెక్టర్ అబిగ్యాన్ మాల్వియా కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ గతవారం రోజులుగా కురిసిన వర్షానికి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కింద ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్య దర్శి కూతడి ఎల్లయ్య, నాయకులు నాగరాజు, రవి,రాజన్న, నర్సారెడ్డి, పాల్గొన్నారు.

పెన్షన్ విద్రోహ దినంపై టీచర్ల నిరసన

మోర్తాడ్,సెప్టెంబర్, 1(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని ప్రభుత్వబాలికల పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకుని భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో హెచ్ఎంప్రభాకర్,ఉపా ధ్యాయులు బాలరాజు,అశోక్, దీపిక,రవీందర్, శకుం తల, అనిత,పద్మ,నర్సింహమూర్తి,భూలక్ష్మీ,జ్యోతి జీన్నారు.

విద్యానగర్ కాలనీలో కుంకుమార్చన

ఆర్మూర్,సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి):ఆర్మూర్‌మున్సిపల్‌పరిధి మామిడిపల్లి వెంకటేశ్వర్ కాలనీలోని విద్యానగర్‌కాలనీలో కాలనీఅభివృద్ధికమిటీ ఆధ్వ ర్యంలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద సోమవారం మహిళలు కుంకుమార్చణ నిర్వహించారు.ఈ కార్య క్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీసభ్యులు, ఉన్నారు.

రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

బోధన్,సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు మల్లేష్ డిమాండ్ చేశారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ బియ్యం



రేషన్ బియ్యం పంపిణీలో కాంగ్రెస్ నాయకులు

ఏర్గట్ల/వేల్పూర్/కోటగిరి,సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): అరులైన ప్రతీ ఒక్క రికి రేషన్ సన్నం బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో లబ్ధిదారులకు కొత్తగా వచ్చిన రేషన్ కార్డుతో సన్న బియ్యాన్ని పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో దాదాపు 350కొత్తరేషన్ కార్డులతో పాటు, 200 మంది పేర్లున మోదు చేయించడం జరిగిందని, కొత్త రేషన్ కార్డు వచ్చి న లబ్ధిదారులు ఉచితవిద్యుత్, గ్యాస్‌సబ్సిడీ పొందడానికి ఎంపీడీవో కార్యాలయంలో నమోదు చేయించు కోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డంజీవన్, బద్ధం లింగారెడ్డి, ముస్కుమోహన్, పన్నాల నర్సారెడ్డి, దండెవో యినసాయి కుమార్,మునిమాణిక్యం అజయ్, మేకలసాయన్న, తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్తరేషన్ కార్డుల పంపిణీలో భాగంగా సోమవారం వేల్పూర్ మండలం పచ్చల నడ్కుడ గ్రామంలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను కాంగ్రెస్ నాయకులు లబిదారులకు అందజేశారు. కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారు హర్షం వ్యక్తం చేస్తు సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సునీల్‌రెడ్డికి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌గ్రామశాఖ అధ్యక్షుడు గుడాల మోహన్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు టక్కరి గంగాధర్, నాయకులు గడ్డవతల నర్సారెడ్డి, కుర్మ సాయిరాం, నెహ్రు, , కుర్మ రాజన్న తదితరులున్నారు. పోతంగల్ మండలంలోని హంగర్గ ఫారం గ్రామంలో సోమవారం కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. గ్రామంలో 112మందికి కొత్తగా రేషన్ కార్డులు మంజూరయ్యాయని మాజీ సర్పంచ్ ఏజాజ్‌ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండవ దిలీప్, నాయకులు సజ్జత్,వలీయొద్దీన్, బాపురావు, సూరరెడ్డి, ఉన్నారు.

సీఎం, పీసీసీచీఫ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

మోర్తాడ్, సెప్టెంబరు, 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను అసెంబ్లీలో ఆమోదించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివనొల్ల శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, ఏర్గట్ల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సోమ దేవరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు మహిపాల్, నహీద్, ఆనంద్, తీగెల నర్సారెడ్డిలు ఉన్నారు.

6న గణేష్ నిమజ్జనం

బోధన్,సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో ఈ నెల 6వ తేదిన గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్న సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాసుల సాయిలు, శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్ చారిలు అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వర శివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 7వ తేది ఆదివారం చంద్రగ్రహణం ఉండడంతో ముందు రోజు శనివారం గణేష్ నిమజ్జనం జరగనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతి మందిరం చైర్మన్ గుండెటి శంకర్, బీర్కూర్ బుజ్జి, రుద్ర సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్, కిరణ్, నరేష్‌లతో తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరులో వైద్య శిబిరం

భిక్కనూరు, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని ఆయాగ్రామాల్లో భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో సోమవారం వైద ్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణీ యేమిమా మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కు మండలంలోని అన్నిగ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జ్వరం, జలుబు, దగ్గుతో బాదపడుతున్న వారు తప్పకుండా పరిక్షలు చేసుకోవాలని, గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిరుత పులిని వెంటనే పట్టుకోవాలని వినతి



ఎఫ్ఆర్‌వోకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

పెర్కిట్,సెప్టెంబరు, 1(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పెదమ్మ గుడి ప్రాంతంలో సంచరిస్తున్న చిరుత పులిని వెంటనే పట్టుకోవాలని ఆర్మూర్ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్‌కు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఇటీవల మేకలు, కోతులు, కుక్కలను చిరుత చంపేసిందని ఆ ప్రాంతంలో సంచరించడానికి భయబ్రాంతులకు గురవుతున్నామని వెంటనే సీసీ కెమెరా ఏర్పాటు చేసి బోనులు పెట్టాలని తెలిపారు. అతి త్వరలోనే చిరుతను పట్టుకుంటామని ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మచ్చేందర్, ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు బోండ్ల సంతోష్, జక్కం శేఖర్, నూతుల నర్సారెడ్డి పాల్గొన్నారు.

పాఠకులు చదువుకునేలా చూడాలి

జక్రాన్‌పల్లి,సెప్టెంబరు, 1(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నశాఖ గ్రంథాలయాలకు పాఠకులు ప్రతీరోజు వచ్చి చదువు కునేలా చూడాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజరెడ్డి అన్నారు.సోమవారం జక్రాన్‌పల్లిలో శాఖ గ్రంథాల యాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం పాఠకులు వచ్చి చదువుకుని రిజిస్ట్రర్‌లో సంతకాలు చేసే రిజిస్ట్రర్‌ను ఆయన పరిశీలించారు.

కబ్జాలో ఉన్న భూమికి పట్టాలు ఇవ్వాలి

ఆలూర్,సెప్టెంబరు, 1(ఆంధ్రజ్యోతి):కల్లెడిలో ఎస్సీ కులానికి చెందిన పదిమంది రైతులకు గత 50 సంవత్సరాలుగా ప్రభుత్వ అసైన్మెంట్ భూమిలో పంట పండిస్తూ సాగు చేస్తున్నారు. అందరికీ పట్టా ఇవ్వాలని సోమవారం ఆలూర్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలి

బోధన్,సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు, తహసీల్దార్ విఠల్, ట్రాన్స్‌కో డీఈ ముక్తార్ హైమద్, మున్సిపల్ డీఈ యోగేష్, ట్రాన్స్‌కో ఏఈ నాయిని కృష్ణ, సంబంధిత శాఖ అధికారులు తదితరులున్నారు.

కళా తోరణం ప్రారంభం



స్వాగత తోరణం ప్రారంభిస్తున్న దృశ్యం

మోస్రా,సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మోస్రా గ్రామ అభివృద్ధిలో భాగంగా నిర్మించిన గ్రామ స్వాగత కళా తోరణం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బిళ్ల పోతారెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి తోరణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న సమయంలో ఈ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించడం సంతోషంగా ఉందని ఇందుకు సహకరించిన దాతలకు, కమిటీ సభ్యులకు, గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్వాగత తోరణం నిర్మాణానికి గుత్ప భూమారెడ్డి, నారాయణ రెడ్డిలు రూ.2,50,000 విరాళం ఇవ్వగా మిగతా రూ. 3,50,000 గ్రామాభివృద్ధి కమిటీ కలిపి నిర్మాంచామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం పనులతోనే కొట్టుకుపోయిన చెక్‌డ్యాం

● రాష్ట్ర సీడ్ కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి



మాట్లాడుతున్న అన్వేష్‌రెడ్డి

మోర్తాడ్, సెప్టెంబరు, 1(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం 2015-16 మధ్యలో పెద్దవాగుపై నిర్మించిన చెక్‌డ్యాంల పనులు నాసిరకంగా పనిచేయడంతో కొట్టుకుపోతున్నాయని సీడ్ కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గాండ్లపేట్, దొన్కల్ గ్రామాల మధ్య పెద్దవాగుపై నిర్మించిన చెక్‌డ్యాం వర్షాలకు కొట్టుకుపోవడంతో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చెక్‌డ్యాంల నిర్మాణానికి రాష్ట్ర వ్యాప్తంగా ఒకటే ప్లాన్ ప్రకారం నిర్మించడం వల్ల చెక్‌డ్యాంలు కొట్టుకుపోవడంతో పాటు రైతుల పంట పొలాలకు కూడా తీవ్ర నష్టం జరిగిందని అన్వేష్‌రెడ్డి అన్నారు. వాగులపై చెక్‌డ్యాం నిర్మించేటప్పుడు దాని పరిసరాలకు అనుగుణంగా నిర్మించాల్సింది పోయి ఒక ప్లాన్ అమలు చేయడం జరిగిందని దీనివల్ల రెండు కోట్లకు చెడ్‌డ్యాం నిర్మించే అంచనాలు ఉండగా నాలుగు కోట్లకు పెంచి ఒకే ప్లాన్ అమలు చేయడం వల్ల ఈ దుస్థితి దాపురించిందని ఆరోపించారు. కమీషన్‌లకు ఆశ పడి అంచనాలను పెంచారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన అన్ని పనులు నాసిరకంగా జరిగాయని అన్వేష్‌రెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ రొక్కం మురళి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివనొల్ల శివకుమార్, సోమ దేవరెడ్డి, ఆనంద్, తెడ్డెం శ్రీనివాస్, ఎర్రం శ్రీనివాస్, జైడి చిన్నగంగారెడ్డి, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావు, సంతోష్‌రావు

అవినీతి అనకొండలు

(మొదటిపేజీ తరువాయి)



మీడియా మిత్రులతో రకరకాలుగా చెప్పించారు. సోషల్ మీడియా ద్వారా ఇప్పటివరకు నాపై జరిగిన పర్సనల్ ఎటాక్‌ను ఓర్చుకుంటూ వచ్చాను. ఇంతవరకు పేరు పెట్టి చెప్పలేదు. ఇప్పుడు మొదటిసారి చెబుతున్నా. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ చేస్తామంటుంటే.. ఒక బిడ్డగా కడుపు రగిలిపోతోంది. అందుకే చెబుతున్నా" అని అన్నారు.

ఇంకా వాళ్లనే మోస్తారా?

"హరీశ్‌రావు, సంతోష్.. కేసీఆర్ పక్కన ఉండి, ఆయన పేరు చెప్పుకొని అనేక విధాలుగా లబ్ధి పొందారని కవిత తెలిపారు. వారి చర్యల వల్లే కేసీఆర్ పేరు బద్నామ్ అయ్యే పరిస్థితి వచ్చింది. అయినా వాళ్లనే మోస్తామని, వాళ్లనే మళ్లీ ముందుకు తీసుకెళ్తామని అనుకుంటే.. పార్టీ ఎలా ముందుకుపోతుందని ప్రశ్నించారు. "ఒక బిడ్డగా నేను బాధపడుతున్నా. ఐదేళ్లు ఇరిగేషన్ మంత్రిగా చేసిన హరీశ్‌రావుకు ఇందులో మేజర్ పాత్ర లేదా? మా నాన్న పరిస్థితి నేను దగ్గరుండి చూశాను. నా పెళ్లికి డబ్బుల కోసం ఆయన ఎంత ఇబ్బంది పడ్డారో నాకు తెలుసు. రాజకీయాల్లో 40, 50 ఏళ్లు ఉన్నా.. కేసీఆర్ ఆస్తులు సంపాదించుకోలేదు. నాకు తెలిసి ఆయనకు డబ్బుపై ఎన్నడూ ఆశలేదు. అలాంటి వ్యక్తిపై సీబీఐ విచారణ చేస్తామని, కేసులు వేస్తామని అంటే.. ఇందుకు ఎవరు కారణం? ఈ వయసులో ఆయనపై సీబీఐ కేసులేంటి? ఏం ఖర్మ? ఇలాంటి వాళ్లను ఎందుకు భరించాలి? ఎందుకు ప్రొటెక్ట్ చేయాలి? బీఆర్ఎస్ తమ్ముళ్లకు నాపై కోపం రావచ్చు. వాస్తవాలు చేదుగా ఉన్నా.. మందులాగా అప్పుడప్పుడు మాట్లాడితేనే ఆరోగ్యంగా ఉంటుంది" అని కవిత వ్యాఖ్యానించారు.

హరీశ్, సంతోష్ వెనక రేవంత్‌రెడ్డి..

కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని ప్రభుత్వమని కవిత మండిపడ్డారు. ఏసీబీ మగ్గురు కాళేశ్వరం ఇంజనీర్లను పట్టుకుంటే, ఒక్కో ఇంజనీరు దగ్గర వందల కోట్ల ఆస్తులు బహిర్గతమైతే.. విచారణ చేసే దమ్ము ప్రభుత్వానికి లేకుండాపోయిందని ధ్వజమెత్తారు. వారి వెనకాల ఎవరున్నారని ప్రశ్నించారు. "హరీశ్‌రావు, సంతోష్‌రావు వెనక రేవంత్‌రెడ్డి ఉండి కాపాడుతున్నారు. బాణం గురి ఎంతసేపూ కేసీఆర్‌పైనే ఉంది. అందుకే అన్ని విషయాల్లో వాళ్లను ఏమీ అనరు. వాళ్ల గురించి మాట్లాడరు. ఈ అవినీతి అనకొండలతో రేవంత్‌కు ఉన్న రహస్య ఒప్పందం బహిర్గతం కావాలి. పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో ఏముందో చెప్పకుండానే టక్కున సీబీఐకి ఇస్తామనడం ముందస్తు కుట్ర. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీయడమే వారి లక్ష్యం. మీరు బట్టకాల్చి మీదవేసినట్లు ఆరోపణలు చేయడం కాదు. నేను డిమాండ్ చేస్తున్నా.. పేర్లు కూడా చెప్పాను. దమ్ము ధైర్యం ఉంటే వారిపై విచారణ చేయించాలి. వాస్తవాలు బయటపెట్టి వారితో అండర్‌స్టాండింగ్ లేదని నిరూపించుకోవాలి" అని కవిత సవాల్ చేశారు.

ఎవరో చెబితే ఆడే తోలుబొమ్మను కాదు..!

తాను తన తండ్రికి రాసిన లేఖను లీక్ చేసిన సందర్భంలో అసలు విషయాలు బహిర్గతం చేసినందుకు 90 రోజులుగా తనను దుష్ప్రచారాలతో వేధిస్తున్నారని కవిత తెలిపారు. ఇప్పుడు కాళేశ్వరం విషయంలో వాస్తవాలు మాట్లాడినందుకూ వాళ్ల సోషల్ మీడియా బ్యాచ్‌లు రేపటి నుంచి అడ్డగోలు విమర్శలు చేస్తాయన్నారు. "నన్ను బీజేపీ ఆపరేట్ చేస్తుందంటారు. కాంగ్రెస్ ఆపరేట్ చేస్తుందంటారు. ఒకరు రేవంత్‌రెడ్డి చెబితే మాట్లాడుతుందని, మరొకరు బండి సంజయ్ చెబితే మాట్లాడుతుందంటూ దుష్ప్రచారం చేస్తారు. ఖబడ్దార్ బిడ్డా.. నేను ఎవరో చెబితే ఆడే తోలుబొమ్మను కాదు. నాది కేసీఆర్ రక్తం.. తెలంగాణ బ్లడ్. వ్యక్తిగతంగా నేను అనుకున్న విషయాన్ని చెబుతున్నా. దానికి రాజకీయంగా ఇబ్బంది అయినా, నష్టమయినా, కష్టమయినా.. నేనే భరిస్తా" కవిత స్పష్టం చేశారు.

ఇలాంటి పార్టీ ఉంటే ఏంది? పోతే ఏంది?

దేశంలో ఎక్కడికి వెళ్లినా.. కేసీఆర్ మహానాయకుడు అంటారని కవిత తెలిపారు. ఇప్పుడు సీబీఐ విచారణ జరిపితే.. ఏం మాట్లాడతారని ప్రశ్నించారు. "మా నాన్న పరువు పోతే నాకు బాధ. మీకా? వాళ్లకు పైసలు కావాలె. పేరుతో ఏం పని? ఇంక కూడా ఇటువంటి విషయాలు అర్థం చేసుకోకుండా, ఇలాంటి వ్యక్తులను దూరం పెట్టకుంటే.. ఇలాంటి పార్టీ ఉంటే ఏంది? పోతే ఏంది? బీఆర్ఎస్ నాయకులు నన్ను తిట్టుకున్నా సరే. స్థానిక ఎన్నికల్లో నష్టం జరుగుతదని అనుకున్నా సరే. మా నాన్నమీద సీబీఐ విచారణ పడ్డాక ఏముంది? ఎలక్షన్‌లో ఒకరు గెలుస్తరు, ఒకరు ఓడిపోతరు. అసలు పార్టీ ఓడిపోయే పరిస్థితి ఎందుకు వచ్చింది? ఇటువంటి దుర్మార్గుల వల్ల కాదా? ఊ అంటే.. మా దగ్గర పైసలున్నయని, టీవీలున్నయని, సోషల్ మీడియాలుయని ఎటు పడితే అటు మాట్లాడతామంటే తోలు తీస్తం. గీత గీసుకుంటం బిడ్డా. మీరు ఒక కామెంట్ పెడితే.. మేం పది పెడతాం. ఇంతకాలం చూస్తూ ఊరుకున్నా. పెద్ద సారు దగ్గరికి వచ్చాక ఇక కాంప్రమైజ్ అయ్యేది లేదు. నిజంగానే ఆయన అవినీతికి పాల్పడితే వేరుమాట. కేసీఆర్‌కు ఎప్పుడూ తెలంగాణ ధ్యాసే.. అదే పిచ్చి. అలాంటి వ్యక్తిపై ఏది పడితే అది మాట్లాడితే.. రియాక్ట్ కాకపోవడం చాలా దారుణం. సీబీఐ విచారణ చేస్తున్నామని రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటిస్తే.. తెలంగాణ బంద్‌కు పిలుపు ఇవ్వొద్దా? తెలంగాణ భగ్గుమనొద్దా? దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. ఏదేమైనా సీబీఐ విచారణ చేసినా.. కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారు" కవిత పేర్కొన్నారు.

మూడు పిల్లర్లు కుంగిపోతే రెండున్నరేళ్లుగా లొల్లి!

కేసీఆర్ తరతరాలకు తరగని ఆస్తిలా కట్టిన కాళేశ్వరాన్ని బద్నామ్ చేస్తున్నారని కవిత అన్నారు. "మహాసముద్రం లాంటి కాళేశ్వరంలో చిన్న పార్ట్ అయిన మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగిపోతే.. ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందని రెండున్నరేళ్లుగా లొల్లి పెడుతున్నారు. నేను 2006 నుంచి తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటూ రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నాను. అప్పటినుంచి ఇప్పటివరకు ప్రజల విషయం తప్ప.. వ్యక్తిగత విషయాలు మాట్లాడరు. అటువంటి మహానాయకుడు అవినీతికి పాల్పడ్డారని, లక్ష కోట్లు దోచుకున్నారని, నిజాం కన్నా ధనికుడు కావాలనుకున్నారని అంటున్నారు. అవును కచ్చితంగా నిజాం బాటలోనే నడుస్తాం. నిజాం కట్టిన ఉస్మాన్‌సాగర్ నీళ్లే కదా.. నేటికీ హైదరాబాద్ ప్రజలు తాగుతున్నది! ఆ నిజాం స్ఫూర్తి అని మా నాన్న చాలాసార్లు చెప్పారు. కచ్చితంగా 200 ఏళ్లు తెలంగాణ ప్రజలు కాళేశ్వరం ప్రాజెక్టును కట్టిన కేసీఆర్‌ను తలుచుకుంటారు. కేసీఆర్‌కు ఉన్న అవగాహన, ఉమ్మడి ఏపీలో ఆయన అనుభవించిన వివక్ష, తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసిన ప్రస్తుత సీఎంకు తెలియదు. నేటికీ ఆయన పక్క రాష్ట్రం ఎజెండాను అమలు చేస్తున్న వ్యక్తి. బనకచర్ల కడతామంటే మాట్లాడని వ్యక్తి.. కేసీఆర్ గురించి అసెంబ్లీలో ఉదయం నుంచి రాత్రి వరకు అనరాని మాటలు అంటుంటే నా గుండె బరువెక్కింది. ఇదే రేవంత్‌రెడ్డి గతంలో ఓ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, 'కేసీఆర్‌కు పైసల మీద ఆశలేదు. పాపం ఆయన మీటింగ్ పెట్టాలంటే కూడా.. అప్పుడు పైసల గురించి చూస్తారు' అన్నారు. అటువంటి ఆలోచన ఉన్న వ్యక్తిమీద ఇంత కుట్రపూరితంగా అభాండాలు ఎందుకు వేస్తున్నారు? ప్రజలు తిరగబడతారనుకుంటే.. ప్రభుత్వం తప్పులు బయటపడతాయంటే.. కేసీఆర్‌పై ఆరోపణ చేయాలి. ఆయన పేరు చెప్పకుంటే రేవంత్‌రెడ్డి ఫొటో కూడా పేపర్లో వేయరని ఆయన్ను విమర్శిస్తున్నారు. సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు పెడతామని, 50శాతం రిజర్వేషన్లు ఎత్తేస్తామని అంటున్నారు. రాహుల్‌గాంధీ బిహార్ ఎన్నికల ప్రచారం కోసం బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ రోజుకో కొత్తకథ చెబుతోంది. గవర్నర్ వద్ద పెండింగ్ పెడితే.. సుప్రీంకోర్టుకు ఎందుకు వెళ్లడంలేదు? బిహార్ ఎన్నికల కోసమే బీసీ బిడ్డలను రేవంత్‌రెడ్డి బలి పెడుతున్నారు. ఇలాగే చేస్తే.. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బిహార్‌కు వెళ్లి ప్రచారం చేస్తాం" అని కవిత హెచ్చరించారు.

కవిత

సస్పెన్షన్ ఖాయం!?

నేడో, రేపో బీఆర్ఎస్ నుంచి ప్రకటన!.. కీలక నేతలతో అధినేత కేసీఆర్ భేటీ

- ఉపేక్షిస్తే పార్టీకి మరింత నష్టం అనే అభిప్రాయం
- ఎక్స్‌లో కవితను అన్‌ఫాలో చేయాలని ఆదేశం
- టీఆర్ఎస్ఎల్పీ వాట్సప్ గ్రూప్ నుంచి కవిత పీఆర్వో అవుట్
- సస్పెండైతే తెలంగాణ జాగృతి పేరుతో కవిత సొంత పార్టీ?



హైదరాబాద్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): సొంత పార్టీకి చెందిన నేతలు హరీశ్‌రావు, జోగినపల్లి సంతోష్ కుమార్‌పై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. కవిత తీరుతో పార్టీకి మరింత నష్టం జరిగేలోపే ఆమెను బీఆర్ఎస్ నుంచి సాగనంపాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో పార్టీ నుంచి కవిత సస్పెన్షన్ ఖాయం అనే ప్రచారం బీఆర్ఎస్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. దీనిపై ఒక ట్రెండు రోజుల్లో బీఆర్ఎస్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మీడియా సమావేశంలో హరీశ్, సంతోష్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు చేశాక.. ఆ పార్టీ సీనియర్ నేతలు ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లారు. అక్కడ కేటీఆర్, వేముల ప్రశాంత్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డితో పాటు మరికొందరు కీలకనేతలు కేసీఆర్‌తో భేటీ అయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై కేసీఆర్‌తో మంతనాలు జరిపారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. కవిత పార్టీలో ఉంటే లాభం ఉందా? అంటూ పార్టీ నేతలను కేసీఆర్ ప్రశ్నించారు. ఇంత పెద్ద వ్యాఖ్యలు చేశాక కూడా కవితను కొనసాగిస్తే పార్టీకి మరింత నష్టం అని, ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని మెజారిటీ నేతలు కేసీఆర్‌కు సూచించారు. కవితను పార్టీలో కొనసాగితే విపక్షాలకు ఆయుధం ఇచ్చినట్లేనని నేతలు అభిప్రాయపడ్డారు. కవితపై ఎటువంటి చర్యలు తీసుకోకపోతే ముమ్మందు మరింత నష్టం జరిగే ప్రమాదం ఉందని అధినేతకు చెప్పారు. కవిత ఇదివరకే.. కేసీఆర్ చుట్టూ దయ్యాలున్నాయంటూ వ్యాఖ్యానించారు. అప్పుడే ఆమెపై నిర్ణయం తీసుకుంటారని అంతా భావించారు. అయితే ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోకుంటేనే తక్కువ నష్టం జరుగుతుందనే భావన అప్పట్లో పార్టీ పెద్దల్లో ఉండిందని.. ఇప్పుడు చేయిదాటిపోయే స్థాయికి పరిస్థితి చేరిందని ఓ కీలక నేత చెప్పారు.

కవితపై బీఆర్ఎస్ నేతల మాటల దాడి

సామాజిక మాధ్యమాల్లో కవితను వెంటనే అన్‌ఫాలో కావాలని బీఆర్ఎస్ ఐటీ విభాగం నుంచి పార్టీ శ్రేణులకు ఆదేశాలు వెళ్లినట్లు గులాబీ వర్గాలు చెబుతున్నాయి. ఆ వెంటనే ఎక్స్ ఖాతాలో కవితను ఫాలో అవుతున్న కార్యకర్తలు వెంటవెంటనే అన్‌ఫాలో అయ్యారు. సామాజిక మాధ్యమాల్లో ఆమెకు వ్యతిరేకంగా కామెంట్లు పెట్టడం మొదలుపెట్టారు. ఎలక్ట్రానిక్ మీడియాలో బీఆర్ఎస్ తరఫున చర్చలకు వెళ్లిన నేతలు కూడా కవిత తీరును తీవ్రంగా తప్పుబట్టారు. కొందరైతే కవిత తీరు వల్లే గత ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయం పాలైందని ఆరోపించారు. మరికొందరు తక్షణమే ఆమె పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ఎల్పీ వాట్సప్ గ్రూప్ నుంచి కవిత పీఆర్వోను తొలగించారు. హరీశ్‌రావు ఆరడుగుల బుల్లెట్ అంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం పోస్టులు పెట్టింది. లండన్ పర్యటనలో ఉన్న హరీశ్‌రావుకు అక్కడి బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం ఘనస్వాగతం పలికింది.

సస్పెండ్ చేస్తే సొంతపార్టీ?

బీఆర్ఎస్ నుంచి కవితను సస్పెండ్ చేస్తే .ఆమె అడుగులు ఎటువైపు? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. అయితే మొదట్నుంచి ఆమె ఒక స్పష్టతతో ఉన్నారని, పార్టీ నుంచి బయటకు వెళ్లాల్సివస్తే, సొంత వేదిక ఏర్పాటు చేసుకోవాలని ముందే నిర్ణయం తీసుకున్నారని విశ్లేషకులు అంటున్నారు. 2023 ఎన్నికల్లో పార్టీ పరాజయం పాలైనప్పటి నుంచి ఆమె తన జాగృతి సంస్థను నెమ్మదిగా బలోపేతం చేస్తూ వస్తున్నారు. జాగృతి పేరుతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పార్టీ పెడితే తెలంగాణ జాగృతినే పార్టీ పేరుగా ఖరారు చేసే అవకాశం ఉందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. కొత్త పేరు జోలికి వెళ్లకపోవచ్చని ఆ వర్గాలు అంటున్నాయి.

పంటలకు.. వరద పోటు

- ఎస్సారెస్పీ, వరద నీటితో దెబ్బతిన్న పొలాలు
- చెరువులను తపిస్తున్న వైనం చేలు
- 770 ఎకరాల్లో పంట నష్టం
- కలెక్టర్‌ను ఆశ్రయించిన రైతులు
- క్షేత్ర స్థాయిలో వివరాలు సేకరిస్తున్న అధికారులు



దోంచందలో నీట మునిగిన మొక్కజొన్న



చెరువును తలపిస్తున్న పంట పొలాలు

ఏర్గట్ల, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోదావరి తీర గ్రామాల్లో ఏటా వరదల సమయంలో రైతులకు తిప్పలు తప్పడం లేదు. దోంచంద, తడపాకల్, గుమ్మిర్యాల్ ప్రాంత రైతులకు శాపంగా మారింది. నాలుగు రోజుల కిందట కురిసిన భారీ వర్షాలకు ఎస్సారెస్పీ నుంచి గోదావరిలోకి భారీగా నీటి విడుదలతో పెద్ద వాగు మీదుగా వరద నీరు చేరింది. దిక్కుతోచని స్థితిలో దోంచంద రైతులు తమకు ఆదుకోవాలని సోమవారం కలెక్టర్‌ను కలిసి గోడును విన్నవించారు.

770 ఎకరాల్లో పంట నష్టం

వరద నీటితో పాటు గోదావరిలో నీరు ఉధృతంగా ప్రవహించడంతో పరివాహక ప్రాంతాల్లోన్ని 770 ఎక రాల్లో పంట నష్టం జరిగింది. పొలాల్లో బురద చేరి చెరువులను తలపిస్తోంది. మండలంలో మొత్తం 5,800 ఎకరాల్లో వరి, 3,200 ఎకరాల్లో మొక్కజొన్న, 1100 ఎకరాల్లో సోయా, 2,260 ఎకరాల్లో పంటలు వేశారు. గోదావరి తీర ప్రాంతాల్లో ఇక్కడి రైతులు ఎక్కువగా మొక్క జొన్న, పసుపు, సోమ, వరి పంటలు పండి స్తారు. దోంచందాలో 220 ఎకరాలు, తడపాకల్‌లో 200 ఎకరాలు, గుమ్మిర్యాల్‌లో 100 ఎకరాల్లో, వరదల తాకిడికి బట్టాపూర్ పెద్దవాగు ఉధృతంగా ప్రవహించడంతో 140 ఎకరాలు, తొర్తి గ్రామంలో 112 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

నష్టపోయిన రైతుల వివరాలు సేకరిస్తున్నాం..



వైష్ణవ్, మండల వ్యవసాయాధికారి

మండలంలోని గోదావరి తీర ప్రాంతాలైన తడపాకల్, దోంచంద, గుమ్మిర్యాల్ గ్రామాలతో పాటు వరదలను దెబ్బ తిన్న బట్టాపూర్, తొర్తి గ్రామాల్లో నష్ట పోయిన పంటలను పరిశీలించి ప్రాథమిక అంచనా వేసిపై అధికారులకు నివేదిక పంపాం. సోమవారం నుంచి రైతుల వివరా లను క్షేత్ర స్థాయిలో సే కరిస్తున్నాం. నష్టపరిహారం అందించేలా ప్రభుత్వ దృష్టికి తీసు కెళ్తాం.

ఐదేళ్లుగా అందని నష్ట పరిహారం..



పెద్దిరెడ్డి లింగారెడ్డి, రైతు దోంచంద

భారీ వర్షాలు కురిసిన ప్రతీసారి గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉధృతంగా ప్రవహించే గోదావరి నీటి వల్ల, వరదతో పంట పొలాలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. అధికారులు సర్వే చేసి నష్టపరిహారం అందిస్తామని చెప్పడమే కానీ, ఆరేళ్లుగా ఒక్కరికి కూడా నష్టపరిహారం అందలేదు. రైతులకు నష్ట పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

వరదలతో అపార నష్టం

- నీటమునిగిన సోయా, పెసర, కంది
- నీటి నిల్వలతో కుల్లుతున్న పంటలు



నీటి నిల్వతో కుల్లి పోయిన పంటలు

మద్నూర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మంజీరా పరివాహక ప్రాంతాల్లో వర్షం అధికంగా కురియడంతో పాటు గ్రామాల్లోకి వరద నీళ్లు రావడంలో తట్టు ప్రాంతాల్లో ఉన్నటువంటి సోయా, కంది, పెసర, మినుము నీట మునిగి, అ పార నష్టం వాటిల్లింది. దాంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఎటువంటి నీటి వనరులు లేని ఉమ్మడి మద్నూర్ మండలంలో రైతులు వర్షాధారం పైనే ఆధారపడి పంటలు పండిస్తారు. అటువంటిది వర్షాలు అధికమైన అత్యల్పమైన రైతులు తా ము వేసిన పంటలు నష్టపోవాల్సి ఉంటుంది. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో మంజీరా పరివాహక ప్రాంతంలోని సిర్పూర్, హసన్ టాక్లి, లింబూర్, గోజెగావ్, తడిహిప్పర్గా, పెద్ద టాక్లి, గ్రామ శివారులో రైతులు వేసి న పంటలు వరదలతో నష్టపోయాయి. అష్ట కష్టాలు పడి పెట్టుబడులకు తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నష్టపరిహా రం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో ప్రాథమిక అంచనా మేరకు 3,600 ఎకరాలలో ఆయా పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనాల ప్రకారం సర్వే చేశారు.

230 ఎకరాల్లో పంట నష్టం



పొల్కంపేట చౌదరీ చెరువు కింద పంటల నష్టాన్ని అంచనావేస్తున్న ఏఈవో

లింగంపేట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోల్కంపేట చౌదరి చెరువు కింద ఇప్పటి వరకు 230ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు సర్వే చేసినట్లు ఏఈవో రాకేష్ తెలిపారు. గ్రామానికి చెందిన చౌదరీ చెరువుకు గండి పడడంతో పం టపొలాల్లో ఇసుక మేటలు వేయడంతో పంట పొలాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి పంట నష్టం జరిగిన ప్రతీ రైతు వివరాలను సేకరిస్తున్నామని ఆయన తెలియజేశారు. మరో రెండు రోజుల్లో పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు.

తీరని యూరియా కష్టాలు

- రెండు బస్తాల యూరియా కోసం క్యూ లైన్
- నానో యూరియాతో అధిక లాభాలు
- ఆందోళన చెందొద్దని అధికారుల సూచన



సంగమేశ్వర్‌లో క్యూలైన్‌లో ఉన్న రైతులు

దోమకొండ,(బీబీపేట) ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి):వరి పంట వేసి నెల రోజులౌవుతున్న రైతులకు మాత్రం యూరియా కష్టాలు తీరలేదు. పంట వేసి ఎదుగుదలకు కావాల్సిన యూరియా కోసం రైతు లు నానా అవస్థలు పడాల్సి వస్తుంది. ఏది ఏమైనా రైతులు క్యూలైన్‌లో నిలబడి యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారు. కాగా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి బీబీపేట మండల కేం ద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు.

జంగంపల్లిలో పంపిణీ నిలిపివేత

భిక్కనూరు, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా వస్తుందని చిన్న సమాచారం అందిన విండోల ఎదుట పెద్దఎత్తున క్యూ కడుతున్న పరిస్థితి ఉంది. భిక్కనూరు మండలంలోని జంగంపల్లి విండోకు ఆదివారం 222 సంచుల యూరియా వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న విండో పరిధిలోని జంగంపల్లి, తలమడ్ల, ఆరేపల్లి, ఆరేపల్లి తండా, పొందుర్తి, శివాయిపల్లి గ్రామాలకు చెందిన వందల మంది తెల్లవారుజామున నుండే విండో ఎదుట క్యూ కట్టారు.

యూరియా కోసం రైతుల తిప్పలు

లింగంపేట, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నల్లమడుగు సొసైటీలో యూరియా కోసం రైతులు ఉదయం 5గంటల నుంచి వేచిఉన్నారు. వారం రోజులుగా యూరియా లేకపోవడంతో సొసైటీకి యూరియా వచ్చిందని తెలియగానే రైతులు ఉదయం నుంచి పడిగాపులు పడుతున్నారు. అధికారులు వెంటనే రైతులకు అవసరమైన యూరియాను తీసుకురావాలని కోరుతున్నారు.

రోడ్డు మరమ్మతులు ప్రారంభం



కందకుర్తిలో గుంతలను పూడ్చివేస్తున్న దృశ్యం

రెంజల్,సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): భారీ వరద ప్రవాహంతో కందకుర్తి అంతర్రాష్ట్ర బ్రిడ్జి గుంతలమయం కావడంతో సోమవారం ఆర్అండ్‌బీ శాఖ అధికారులు గుంతలను పూడ్చివేయించారు. ప్రమాదకరంగా గుంత ఏర్పడడంతో పనులను త్వరితగతిన ప్రారంభించి గుంత ఏర్పడిన ప్రాంతాన్ని పూడ్చివేయించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ముప్కాల్, సెప్టెంబర్, 1(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పా లతో అభిషేకం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు కేబినెట్ సమావేశంలో ఆమోదించినందుకు హర్షం వ్యక్తం చేస్తు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యంరెడ్డి, వేల్పూర్ ఏఎంసీ డైరెక్టర్ చంద రవి, మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ సీసీల బదిలీలు



కమ్మర్‌పల్లి ఐకేపీ ఏపీఎంకు జైనింగ్ రిపోర్టు అందజేస్తున్న ఐకేపీ సీసీలు

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 1: (ఆంధ్రజ్యోతి) గత పదేళ్లుగా ఒకే చోట విధులు నిర్వర్తించిన ఐకేపీలకు ఎట్టకేలకు కౌన్సెలింగ్‌లో భాగంగా బదిలీలు జరి గాయి. కమ్మర్‌పల్లి మండలంలో ముగ్గురు కొత్త సీసీలు రాగా మిగిలినవారికి మండలంలోనే స్థానచలనం కలిగింది. కాగా వీరంత సోమవారం తమతమకు కేటాయించిన క్లస్టర్‌లలో బాధ్యతలు స్వీకరించి క్లస్టర్ గ్రామాల్లో సమావేశాలు నిర్వహించినట్లు ఐకేపి ఏపీఎం గోపు కిరణ్ కుమార్ తెలిపారు. కమ్మర్‌పల్లి మండలంలోని హసాకొత్తూర్ క్లస్టర్‌కు బలే రావు రవి కుమార్, ఉప్లూర్ క్లస్టర్‌కు సుంకరి నవీన్ కుమార్, చౌట్‌పల్లి క్లస్టర్‌కు గందమల్ల భాగ్యవతి, బషీరాబాద్ క్లస్టర్‌కు పిర్యానాయక్, కోనా సమందర్ క్లస్టర్‌కు అడెల్లి రవి, కమ్మర్‌పల్లి క్లస్టర్‌కు గంగలలిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు భారతి, ఏపీఎం గోపు కిరణ్ కుమార్, ఐకేపి కార్యాలయ సిబంది స్వాగతం పలుకుతు బాధ్యతలనుగుర్తు చేశారు.

అంక్సాపూర్‌లో టీబీ ముక్త్ భారత్ అభియాన్

వేల్పూర్, సెప్టెంబరు, 1(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలోని పల్లె దావఖానలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 150 మందికి చాతి ఎక్సిరేలు తీయడంతో పాటు 120 మందికి తెమడ, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నారాయణ, ఎక్సిరే టెక్నిషియన్, సూపర్ వైజర్ గౌస్, ఎస్తేరు, తబిత, ఆరోగ్య కార్యకర్తలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.



టీబీ ముక్త్ భారత్ అభియాన్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం



నిత్యావసర వస్తువులను, దుప్పట్లను పంపిణీ చేస్తున్న అరికెల

ధర్పల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి):వరద ప్రభావానికి గురైన కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ నాయకుడు అరికెల నర్సారెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం ముంపు గ్రామాలైన వాడి, నడిమితాండా, బీరప్ప తాండాలలో బాధిత కుటుంబాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లు, విద్యుత్, పంటనష్టం తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా ఇళ్లు నష్టపోయిన బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తానన్నారు. పంట నష్టాన్ని సాధ్యమైనంత తొందరగా అంచనా వేసి బాధిత కుటుంబాలను ఎంపిక చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన నిత్యవసర వస్తువులు, దుప్పట్లను అందజేశారు. అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్, మాజీ సర్పంచ్ మిట్టపల్లి గంగారెడ్డి, చెలిమెల నర్సయ్య, సుభాష్, చెలిమెల శ్రీనివాస్, సురేందర్‌గౌడ్, చక్రపాణి, దాసు, గంగారెడ్డి, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యను పరిష్కరించాలి

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి):కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆశావర్కర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. సోమవారం ఆశావర్కర్లు తలపెట్టిన చలో హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్న సీఐటీయూ నాయకురాలు నూర్జహాన్‌తో పాటు ఆశావర్కర్లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశావర్కర్లను ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 18వేల రూపాయల జీతాన్ని అమలు చేయాలని అన్నారు. ఎన్నో ఆశలతో ఆశావర్కర్లు ఇంటింటా తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తే వారి సమస్యలు అలాగే ఉన్నాయని అన్నారు. ఆశావర్కర్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి చలో హైదరాబాద్ వెళ్తున్న వారిని అరెస్టు చేయడం సమంజసం కాదని అన్నారు. అరెస్టు అయిన వారిలో రేణుక, లలిత, విజయ, సుకన్య, రేఖ, శోభ, నర్సులక్ష్మి, సలీమా,స్వరూప రాధా, రమా,పద్మ, స్వప్న ఉన్నారు.

కేసీఆర్‌పై సీబీఐ విచారణ కుట్రపూరితమే

సుభాష్‌నగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ ప్రజల కల్పతరువుగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును నీరుగార్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని నిజామాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి లీగల్ సెల్ కన్వీనర్ దాదన్నగారి మధుసూదన్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీల ఉమ్మడి కుట్ర శాసన సభ సాక్షిగా ప్రజల ముంగిటికి వచ్చిందని అన్నారు. ప్రజలు కుట్రదారుల సంబంధాలను గమనిస్తున్నారని పేర్కొన్నారు. కలుగులో ఉన్న కాంగ్రెస్, భాజపా నాయకుల రహస్య బంధం బయటపడి అసలైన దోషులుగా ప్రజల ముందు బహిర్గతమవుతారని వెల్లడించారు. కాళేశ్వరంతో గలగల తెలంగాణ పంట పొలాలకు పారే గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లించడానికి కాంగ్రెస్, భాజపా కలిసి ఆడుతున్న విషపు క్రీడలో భాగమే సీబీఐ విచారణ అని ఆయన అన్నారు.

నేడు టాస్క్ ఆధ్వర్యంలో ఐడియాథాన్

సుభాష్‌నగర్,సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి):తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో మంగళవారం ఐడియాథాన్‌ను నిర్వహిస్తున్నట్లు టాస్క్ ప్రాంతీయ కేంద్రాల ముఖ్య అధికారి నవీన్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాయంత్రం 6గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇన్నోవేషన్ ఫర్ తెలంగాణ యూత్ ఫిజికల్ ఐడియాథాన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాజిక ఆవిష్కరణలుసరళమైన జీవితానికి అనేథీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని అన్ని కళాశాలలకు దరఖాస్తులు పంపిణీ చేశామన్నారు. ప్రతీకళాశాల ఈకార్యక్రమంలో విధిగా పాల్గొనాలని కోరారు.

కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

సుభాష్‌నగర్, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి):నగరంలోని చెరువును కబ్జా చేసుకొని ఎలాంటి అనుమతి లేకుండా కల్లుబట్టి నడుపుతున్న గోపాల్, తిరుపతిలపై చర్యలు తీసుకోవాలని సూర్యచంద్ర మహిళా కమిటీ సభ్యులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా మహిళా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కల్లుబట్టిని నడపడమే కాకుండా చెరువును కూడా కబ్జా చేశారని అన్నారు.గత కొన్ని రోజుల క్రితం గోపాల్, తిరుపతిలు ఆ స్థలాన్ని కబ్జా చేసి జేసీబీలతో బేస్‌మెట్‌లను తొలగించారని అన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పెన్షన్ విద్రోహ దినోత్సవం

● పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి: సుమన్ కుమార్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ కార్యాలయం నుంచి ప్రధాన గేట్ వరకు ర్యాలీగా వచ్చి ప్రధాన గేట్ ఎదుట నల్ల చొక్కాలు, నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. అనంతరం ఉద్యోగ జేఏసీ నాయకులు హైదరాబాద్‌లో జరిగే పాత పెన్షన్ సాధన పోరాట సభ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఉద్యోగ జేఏసీ చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ సీపీఎస్ పెన్షన్ విధానాన్ని అంతం చేసే వరకు పోరాటం ఆగదని, పోరాటాలను ఉధృతం చేసి పాత పెన్షన్ విధానాన్ని సాధించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో చైర్మన్‌లు రమణరెడ్డి, సురేష్, కృష్ణారెడ్డి,నేరెళ్ళ శ్రీనివాస్,మోహన్స్, జిల్లా కార్యవర్గసభ్యులునేతికుంట శేఖర్,శ్రీకాంత్, వినోద్, ప్రశాంత్, బాలయ్య, వెనిగల్ల సురేష్, మంజుల, ఇందిర, గీతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను మోసం చేస్తున్న ప్రభుత్వం

సుభాష్‌నగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్ని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని పీడీఎస్‌యు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. నరేందర్, డాక్టర్ కర్క గణేష్‌లు మాట్లాడుతూ పేద మధ్య తరగతి విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారానే ఉన్నత చదువులు చదువుతున్నారని, పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.9వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు నిఖిల్, నసీర్, వైష్ణవి, వినోద్, సృజన్, శ్రావణి, దివ్య, సంతోష్, నాగేష్. నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నేలకొరిగిన భారీ వృక్షం

సుభాష్‌నగర్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ఐదు దశాబ్దాలకు పైబడిన భారీ వృక్షం నేలకొరిగింది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం సమయంలో ఒక్కసారిగా భారీ వృక్షం నేలకొరిగింది. వొకేషనల్ కాలేజీలో తరగతులు జరుగుతుండగా భారీ వృక్షం ఒక్కసారిగా కింద పడటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురయ్యారు. వక్షం తరగతి గదుల రేకులపై పడింది. రేకులు ధ్వంసమయ్యాయి.విద్యార్థులకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రిన్సిపల్ అబ్దుల్ ఖాలేద్ తెలిపారు.

సీఎం పీఏని పరామర్శించిన నాయకులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి గత నెల 22న మరణించడంతో వారి కుటుంబనికి మాజీ మంత్రి బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సోమవారం రామచంద్రారెడ్డి దశదిన కర్మ మహబూబ్ నగర్ జిల్లా కొండల్‌రెడ్డిపల్లిలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఉర్దూఅకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, మాజీ ఎమ్మెల్సీ అరికల నర్సారెడ్డి, వేణుయాదవ్ తదితరులు ఉన్నారు.

'ప్రజావాణి'కి అధికారులు విధిగా హాజరుకావాలి

» అత్యవసరమైతే అనుమతి తీసుకోవాలి

» కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి

సుభాష్‌నగర్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. అత్యవసరమైతే అనుమతి తీసుకుని కిందిస్థాయి అధికారిని ప్రజావాణికి పంపాలని సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి సుమారు 74 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో సాయగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీవో శ్రీనివాస్‌రావు, మెప్మా పీడీ రాజేందర్, ఏసీపీ రాజావెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న జిల్లా అధికారులు

ప్రజావాణి కార్యక్రమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పదే పదే చెబుతున్నా జిల్లా అధికారులు వాటిని పట్టించుకోవడం లేదు. గత కొన్ని రోజుల క్రితమే జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసినా అంతంత మాత్రంగానే జిల్లా అధికారులు హాజరవుతున్నారు. ప్రధాన శాఖల అధికారులు సైతం ప్రజావాణికి హాజరు కావడం లేదు. కొన్ని శాఖల అధికారులు పీఆర్‌వోలను పంపుతూ మమ అనిపిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలు జారీ చేసి రెండు వారాలవుతున్నా జిల్లా అధికారుల హాజరు అంతంత మాత్రంగానే ఉంది. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో సైతం జిల్లా అధికారులు హాజరు కాకపోవడంతో కలెక్టర్ మరోసారి అధికారులకు ప్రజావాణికి హాజరుకావాలని ఆదేశాలు జారీచేశారు.

ఉద్యోగం వచ్చిందని చెప్పి ఇప్పుడు లేదని చెబుతున్నారు..

కాంట్రాక్టు పద్ధతిన జిల్లాలో ఎన్‌హెచ్‌ఎం పథకం కింద స్టాఫ్ నర్స్ ఉద్యోగం వచ్చిందని చెప్పి ఇప్పుడు ఉద్యోగం లేదని చెబుతున్నారని పుష్పలత అనే మహిళ ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. తనకు ఉద్యోగం ఇప్పించాల్సిందిగా అధికారులను వేడుకుంది.

బాధిత రైతులకు పరిహారం చెల్లించాలి..

ఇటీవల కురిసిన వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారాన్ని చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. జిల్లాలో వరిపంట మునిగిపోయిందని అన్నారు. నవీపేట, ధర్పల్లి, సిరికొండ, తదితర మండలాల్లో పంటలు దెబ్బతినడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. రైతులకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, జిల్లా కమిటీ సభ్యులు సుజాత, నర్సయ్య, కటారి రాములు పాల్గొన్నారు.



వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్, అధికారులు

పోలీసు 'ప్రజావాణి'కి 7 వినతులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఫిర్యాదుదారుల సమస్యలను చట్టప్రకారం పరిష్కరించాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య అధికారులకు ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం పోలీసు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 7 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీసు స్టేషన్ల ఎస్హై, సీఐలకు ఫోన్ చేసి మాట్లాడి సమస్య పరిష్కారానికి సూచనలు చేశారు.

బాధిత రైతులకు పరిహారం అందించాలి

» అధికారులు పంటలను పరిశీలించాలి

» ఎంపీ ధర్మపురి అర్వింద్

భీమ్‌గల్, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 50 వేల పరిహారం అందించి ఆదుకోవాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలోని కప్పల వాగు బ్రిడ్జిని, కోతకు గురైన రోడ్లను బీజేపీ రాష్ట్ర నాయకులు పల్లె గంగారెడ్డి, ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. వ్యవసాయశాఖ అధికారులు నష్టపోయిన ప్రతి రైతు పంట పొలాన్ని క్షేత్రస్థాయిలో వెళ్లి గుర్తించి జాబితాను తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలన్నారు. అలాగే కోతకు గురైన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఎంపీ వెంట కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి సంగం అనిల్ కుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జి మల్కన్న గారి మోహన్, మండల అధ్యక్షుడు ఆరే రవీందర్, మధు, నాయకులు యోగేశ్వర్, నర్సయ్య, లక్ష్మణ్‌గౌడ్, సంధ్య రాజ్, మండల నాయకులు ఉన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి..

పట్టణ కేంద్రంలోని అంగడి బజార్‌లో గల హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి ఎంపీ లార్డ్ ద్వారా నిధులు మంజూరు చేయాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఎంపీ అరవింద్‌కు వినతి పత్రం అందజేశారు.విశ్వహిందూ పరిషత్ సభ్యులు రజనీకాంత్, గట్టు ఈశ్వర్, భాస్కర్, ప్రమోద్, సాధు, నితీష్, తదితరులు పాల్గొన్నారు.



కోతకు గురైన రోడ్డును పరిశీలిస్తున్న ఎంపీ

కొండూర్‌లో ఎంపీ అర్వింద్

సిరికొండ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండూర్‌లో ఎంపీ అర్వింద్ పర్యటించారు. ముంపు బాధిత రైతులను పరామర్శించారు. పార్టీ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్, మండల అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేందర్ తదితరులు ఉన్నారు.

గీతకార్మికుడి మృతి

మాక్లూర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి):ప్రమాదవశాత్తు ఈత చెట్టు మీద నుంచి జారిపడి కల్లు గీతకార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన మాక్లూర్ మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ గౌడ్స్ కాలనీకి చెందిన గుడి కందుల యాదగౌడ్ వృత్తిరీత్యా గీత కార్మికుడు. ప్రతి రోజు మాదిరిగానే ఆదివారం కల్లు గీయడానికి మాక్లూర్ మండలంలోని ఒడ్డేట్‌పల్లి గ్రామంలోని వడ్డెట్టమ్మ గుడి దగ్గరలో గల చెరువు కట్టమీద ఉన్న ఈత చెట్ల వద్దకు కల్లు గీయడానికి వెళ్ళినట్లు తెలిపారు. సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని కొడుకు ప్రశాంత్ స్నేహితులతో కలిసి వడ్డేటమ్మ దగ్గరలోని చెరువు కట్ట పై వెతుకుతుండగా అక్కడ యాదగౌడ్ ఈత చెట్టు కింద చనిపోయి ఉండడం గమనించినారు. యాదగౌడ్ ఈత చెట్లనుంచి కల్లు గీసిన క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి తలకు, చేతులకు, కాళ్లకు గాయాలై మృతి చెందినట్లు తెలిపారు.ఈవిషయంపై మృతుడి యాదగౌడ్ చిన్న కొడుకు ప్రశాంత్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

సుభాష్‌నగర్, సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి):ఒకే పాఠశాలను రెండు పేర్లతో నడుపుతూ విద్యార్థులను మోసం చేస్తున్న కారుణ్య పాఠశాల, ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. సోమవారం విద్యాశాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్ మాట్లాడుతూ ఒకేపాఠశాలను రెండు పేర్లతో నడిపి మోసం చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ పాఠశాల పేరుతో ఎలాంటి అనుమతి లేకపోవడంతో ఆ గుర్తింపునురద్దు చేయాలన్నారు.కారుణ్య యాజమాన్యంపై క్రిమినల్ కేసునమోదు చేయాలని కోరారు. లేనిపక్షంలో తెలంగాణ విద్యార్థి పక్షం ఆధ్వర్యంలో ఫ్లెక్సీలను తొలగిస్తామని తెలిపారు.

జిల్లా కేంద్రంలో టాస్క్ ప్రాంతీయ కార్యాలయం

సుభాష్‌నగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి):అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ప్రాంతీయ కేంద్రాన్ని నగరంలోని ఐటీ టవర్స్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని టాస్క్ ప్రాంతీయ కేంద్రాల ముఖ్య అధికారి నవీన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణ ద్వారా ఉన్నత స్థాయి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల ఉజ్వల భవిష్యత్తు కొరకు పోటీ ప్రపంచంలో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందించడానికి టాస్క్ కృషి చేస్తుందని అన్నారు. ప్రాంతీయ కేంద్రంలో అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు అవసరమైన అర్థమెటిక్ లాజికల్ రిజైనింగ్ పై సమగ్ర శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక శిక్షణలో భాగంగా జావా, డాటా బేస్, పైతాన్ వంటి ఆధునిక టెక్నాలజీపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ఐసెట్ కోచింగ్ కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని టాస్క్ ప్రాంతీయ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తు రుసుము 599 రూపాయలు చెల్లించి శిక్షణ కార్యక్రమాల్లో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. సెప్టెంబర్ 8లోపు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని అన్నారు. మరింత సమాచారం కోసం 9154252588, 7013675052 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పాఠశాలకు రూ.5వేలు విరాళం

ధర్పల్లి,సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి):మండలంలోని వాడి గ్రామం లోగల పాఠశాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రహరిగోడతో పాటు తరగతి గదులు, రిజిస్టర్లు, పుస్తకాలు, ఫర్నీచర్ పూర్తిగా బురదమయం కావడంతో ఎస్‌జీటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ, కన్వీనర్ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గంగాధర్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, రూ.5వేల విరాళాన్ని అందజేశారు.

వాయిదా పడిన పరీక్షల షెడ్యూల్

డిచ్‌పల్లి, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో ఆగస్టు 28, 29, 30వ తేదీలో జరగాల్సిన పీజీ పరీక్షలు సెప్టెంబర్ 2, 3న, బీఎడ్, బీపీఎడ్ పరీక్షలు సెప్టెంబర్ 6, 8, 9వ తేదీన జరుగుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ సంపత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌ను సందర్శించాలని అన్నారు.

● ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం పరీక్షల తేదీ ప్రకటన...

టీయూపరిధిలోని ఎల్ఎల్‌బీ,ఎల్ఎల్ఎం 4వ సెమిస్టర్ రెగ్యూలర్ థియరీ పరీక్షలు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరుగుతాయని పరీక్షల నియంత్రణ అధికారి సంపత్‌కుమార్ తెలిపారు.

● కొనసాగుతున్న పరీక్షలు

టీయూ పరిధిలో పీజీ, బీఈడీ, బీపీఎడ్ పరీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం జరిగిన పీజీ 2వ, 4వ సెమిస్టర్ రెగ్యూలర్, బ్యాక్‌లాగ్ పరీక్షలకు 744 మందికి గాను 688 మంది హాజరుకాగా 55 మంది గైర్హారయ్యారు. బీఈడీ, బీపీఎడ్ 2వ, 4వ సెమిస్టర్ రెగ్యూలర్, బ్యాక్‌లాగ్ పరీక్షలలో 129 మందికి గాను 115 మంది హాజరు కాగా 14 మంది గైర్హాజరయ్యారు.

టీయూలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

డిచ్‌పల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ విశ్వవిద్యాలయంలో టీజీ లాసెట్ -2025 నూతన విద్యార్థులకు ప్రవేశాలు జరుగుతున్నందున ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ లా కన్వీనర్ శివకుమార్, కోకన్వీనర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

● ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో హెల్ప్‌డెస్క్

తెలంగాణ విశ్వవిద్యాలయంలో నూతనంగా లాసెట్ ద్వారా ప్రవేశాలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థిని, విద్యార్థులకు ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు అడ్మిషన్ విషయంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు మహేష్, అరుణ్, తేజ,తదితరులు పాల్గొన్నారు.

నాన్ టీచింగ్ ఉద్యోగులు నిరసన

డిచ్‌పల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ముందు నాన్ టీచింగ్ సిబ్బంది నల్ల బ్యాచ్‌లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సీపీఎస్‌ను ఎత్తివేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. నాన్ టీచింగ్(రెగ్యులర్) అధ్యక్షుడు అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి సాయాగౌడ్, జనరల్ సెక్రెటరీ బి.భాస్కర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ పన్ను విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ రెగ్యులర్ సిబ్బంది అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజయలక్ష్మి, సూపరింటెండెంట్ ఉమారాణి, జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ సంకీర్తన, ధీరజ్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

సర్వే నెంబర్‌ను రికార్డులో పొందుపర్చాలని వినతి

డిచ్‌పల్లి, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి):డిచ్‌పల్లి మండలం మిట్టపల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 836/4లో కబరస్తాన్, ఈద్గాలకు చెందిన భూములను రికార్డులో పొందుపర్చాలని మైనార్టీ కమిటీ సభ్యులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆమ్‌ఆద్మీ పార్టీ రూరల్ ఇంచార్జి షేక్ జుబేర్ హైమద్, మిట్టపల్లి మైనార్టీ కమిటీ సభ్యులు ఉన్నారు.

దివ్యాంగ బాలుర వసతి గృహంలో దరఖాస్తులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి):జిల్లా కేంద్రంలోని న్యాల్‌కల్ రోడ్‌లోగల ప్రభుత్వ దివ్యాంగ బాలుర వసతి గృహంలో ఉచితంగా వసతి కల్పించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ అధికారి రసూల్‌బీ ఒక ప్రకటనలో తెలిపారు. 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్నటువంటి దివ్యాంగ విద్యార్థులకు ఉచిత వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. మిగతా వివరాల కోసం 9703723632 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మోడల్ స్కూల్ ఉద్యోగుల ఆ.. వేతన!

(5వ పేజీ తరువాయి)

ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన పనిచేస్తున్నారు. మైనార్టీ గురుకు లాలలో 481 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తుండగా వైద్య ఆరోగ్య శాఖలో 83 మంది, 104 సర్వీసులో 50 మందికి పైగా ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, మోడల్ స్కూళ్లలో 40 మంది నాన్ టీచింగ్ సిబ్బంది ఉన్నారు. ఇతర శాఖల్లోనూ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పని చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించే 104 సిబ్బందితో పాటు మండల కేంద్రాల్లో నాణ్యమైన విద్య కోసం ఏర్పాటు చేసిన మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన వైద్య శాఖలో ముఖ్యంగా ల్యాబ్ టెక్నీషియన్‌లు, డాటాఎంట్రీ ఆపరేటర్లు, ఫార్మాసిస్టులు, డ్రైవర్లు, సెక్యూరిటీ గార్డ్‌లు, ఏఎన్ఎంలు, ప్రోగ్రాం ఆఫీసర్, అకౌంట్ ఆఫీసర్, డాటామేనేజర్, క్వాలిటీ మేనేజర్ తదితర పోస్టులు భర్తీ చేశారు. మైనార్టీ గురుకులాలలో కుక్కింగ్ స్టాఫ్, హౌజ్‌కీపింగ్, సెక్యూరిటీ గార్డ్, ప్లంబర్, ఎలక్ట్రిషియన్‌లను ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేశారు. టీచింగ్ సిబ్బందిలోనూ జూనియర్ లెక్చరర్, పీజీటీ, టీజీటీ ఉద్యోగాలను భర్తీ చేశారు.

సిబ్బంది వేతనాలలో ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల చేతివాటం..

ప్రభుత్వం అర్హత కలిగిన నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా నియామకాలు చేస్తుండగా వారికి వేతనాల విషయంలో ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే జీతంలో ఏజెన్సీ కమీషన్ ఇస్తుండగా అదనంగా ఏజెన్సీలు స్టేట్ జీఎస్‌టీ, సెంట్రల్ జీఎస్‌టీ, జీఎస్‌టీ పేరుతో అదనంగా కోతలు పెడుతున్నట్లు తెలుస్తోంది. ఉదాహరణకు మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్‌కు అసలు జీతం 28వేల 657రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుండగా ఏజెన్సీ కమీషన్ 455రూపాయలు ఒక్కొక్కరికి వేతనాన్నిబట్టి కమీషన్ ఇస్తుంది. ఈపీఎఫ్ రూ.1950, సెంట్రల్ జీఎస్‌టీ రూ.2264, స్టేట్ జీఎస్‌టీ రూ.2264, జీఎస్‌టీ రూ.503, ఇన్‌కమ్‌టాక్స్ రూ.523 పేరుతో కోతలు విధిస్తున్నారు. చివరికి ఉద్యోగికి రూ.22వేల 750 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. ఏజెన్సీలో ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లిస్తున్నామని చెబుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం వాటిని చెల్లించడం లేదు. వస్తున్న వేతనాలలో సైతం కమీషన్‌తో పాటు ఇతర కోతల పేరుతో ఉద్యోగుల నుంచి అదనంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

కాళేశ్వరంపై సీబీఐ..

బీఆర్ఎస్‌లో గప్‌చుప్

(5వ పేజీ తరువాయి)

గతంలో కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యల విషయంలోనూ జిల్లాలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్దగా స్పందించలేదు. ఇప్పుడు స్వయంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సంబంధించిన కలల ప్రాజెక్టు అయిన కాళేశ్వరం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించడంపై రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలియజేసినప్పటికీ జిల్లాలో మాత్రం ఎక్కడ కూడా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించలేదు. జిల్లాస్థాయి నాయకులతో పాటు మండల స్థాయి నాయకులు ఎవరూ ఆందోళన కార్యక్రమాలు చేసిన దాఖలాలు లేవు. సోషల్ మీడియా వేదికగా ఆందోళన కార్యక్రమాలపై ప్రకటన చేసిన క్షేత్రస్థాయిలో మాత్రం నాయకులు స్పందించకపోవడంతో జిల్లాలో పార్టీ పరిస్థితిపై శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలుపుకోవాలి

సిరికొండ, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి) : గత శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలుపుకోవాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ .రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం సిరికొండలో ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ రవీందర్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల సందర్భంగా వ్యవసాయ కూలీలందరికి రూ.2500లు చెల్లిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేండేళ్లు కావస్తున్న నేటికి ప్రభుత్వం ఊసేత్తడం లేదని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్,బాల్‌రెడ్డి, ఎస్. కిషోర్,వి. భూమగౌడ్,నిమ్మల రాములు,ఎస్.గంగారాం,మోతిలాల్ పాల్గొన్నారు.

కోతకు గురైన రోడ్డు

సిరికొండ, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి) : తూంపల్లి - కొండపూర్ గ్రామాల మధ్య విద్యుత్ కేంద్రం వద్ద కోతకు గురైన రోడ్డును సోమవారం కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి బాగు చేయించారు.గురువారం కురిసిన బారీ వర్షాలకు వరదలు రావడంతో రెండు గ్రామాల మధ్యలో రోడ్డు కోతకు గురయ్యి ప్రజలు ఇబ్బందులు పడ్డారు.శనివారం రాత్రి కోతకు గురైన కాలువలో తూంపల్లి గ్రామానికి చెందిన ఈశ్వర్ అనే యువకుడి పడి తలకు తీవ్ర గాయాలకు గురయ్యి ఆసుపత్రి పాలయ్యాడు. దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన తూంపల్లి నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మొరం పోయించండి ఆదేశించాడని పీఏసీఎస్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెడ్ల లక్ష్మన్ తెలిపారు. దీంతో కోతకు గురయిన రోడ్డును సోమవారం పూడ్చివేసి బాగు చేశారు.

రోడ్డు మరమ్మతులు ప్రారంభం

● పెద్దవాల్గోట్- చిన్నావాల్గోట్ గ్రామాల మధ్యలో దెబ్బతిన్న రోడ్డు మరమ్మత్తు పనులను సోమవారం ప్రారంబించారు. గురువారం వచ్చిన బారీ వరదల కారణంగా పెద్దవాల్గోట్ మషీదు నుంచి చిన్నావాల్గోట్ వంతెన వరకు రోడ్డు బాగా దెబ్బతిన్నది, మట్టి కోతకు గురయ్యి వాహానాల రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారిన రోడ్డును సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు బాకారం రవి, డీసీసీ కార్యదర్శి ఎర్రన్న,రౌండ్ల గోవర్ధన్ దగ్గరుండి పనులు ప్రారంబించారు. రేపటి వరకు రోడ్డు బాగవుతుందని బాకారం రవి చెప్పారు. రోడ్డు బాగవ్వగానే బస్సులు సిరికొండ, రావుట్ల,మరిమడ్ల, భీమ్‌గల్‌కు ప్రారంబమవుతాయని అయన చెప్పారు.

సినిమా గైడ్


దేవి	: కొత్తలోక (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్	: కూలీ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్	: బ్రహ్మాండ (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్	: సుందరకాండ (11.15, 2.15, 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1	: బ్రహ్మాండ (11.00, 10.30)
	: కొత్తలోక (1.25, 4.25) : కూలీ (7.20)
స్క్రీన్-2	: కూలీ (1.35)
	: సుందరకాండ (4.40, 10.30)
	: కొత్తలోక (7.30)
స్క్రీన్-3	: మహావతార్ నరసింహా (1.30, 4.30, 7.30, 10.30)

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)

స్క్రీన్-1	: కొత్తలోక (10.40, 7.25, 10.30)
	: మహావతార నరసింహా (1.45, 4.35)
స్క్రీన్-2	: పరం సుందరి (హిందీ) (10.40, 1.35, 4.30, 7.25, 10.20)
స్క్రీన్-3	: త్రిబణదారి బార్బరిక్ (11.00, 7.30)
	: కన్యాకుమారి (1.45)
	: సుందరకాండ (4.35, 10.15)
స్క్రీన్-4	: కేపీ అగ్రహారంలో అంబేద్కర్ (10.05)
	: అర్జున్ చక్రవర్తి (1.00)
	: కూలీ (3.45, 10.50)
	: వార్-2 (హిందీ) (7.15)



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.107,200	రూ.99,100	రూ.1300

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.165	రూ.250	రూ. 270
వెన్‌కాబ్(కిలో)	: రూ.170	రూ.260	రూ. 280